## నేడు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పర్యటన

మాచారెడ్డి/రాజంపేట్, అక్టోబర్ 4 : మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ గురువారం పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. రాజంపేటలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పర్యటిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్కాజీ బల్వంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

దోమకొండ, అక్టోబర్ 4 : ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో చిన్నారెడ్డికి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను రాష్ట్ర యూనియన్ ద్వారా రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రిన్సిపల్ కార్యదర్శికి విన్నవిస్తామన్నారు. ఎంపీడీవో సానుకూలం స్పందించడంపై ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నిక

దోమకొండ, అక్టోబర్ 4 : దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏబీవీపీ నూతన కమిటీని బుధవారం కన్వీనర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. బాలుర విభాగం అధ్యక్షుడిగా మధు, ఉపాధ్యక్షుడిగా సతీశ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అనూష, ఉపాధ్యక్షురాలిగా రేణుక ఎన్నికయ్యారు. నాయకులు షాదుల్, సంతోష్, సతీశ్, కల్పన, భవానీ, లక్ష్మణ్, రాహుల్, రాజు, దేవేందర్‌గౌడ్, శివ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ

పిట్లం, అక్టోబర్ 4: మండలంలోని మద్దెల్‌చెర్వు ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈవో దేవీసింగ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు ఎఫ్ఏ 1, 2, ఎస్ఏ 1 పరీక్ష వివరాలను తెలుసుకున్నారు. రాంపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా శ్రీలత, రాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా నార్యకు బాధ్యతలను అప్పగించారు.

## ముదిరాజ్ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

పిట్లం, అక్టోబర్ 4: మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయం వద్ద బుధవారం నిర్వహించిన సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బుడాల నవీన్, ఉపాధ్యక్షుడిగా మార్గం పండరి, సహాయ కార్యదర్శిగా మద్దూరి అశోక్, కోశాధికారిగా గాండ్ల రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

## వరి పంట పరిశీలన

గాంధారి, అక్టోబర్ 4: మండలంలోని గండివేట్, పొతంగల్ కలాన్ గ్రామ శివారుల్లో రైతులు సాగుచేస్తున్న వరిని మండల వ్యవసాయాధికారి నరేశ్ బుధవారం పరిశీలించారు. వరిపై అగ్గి తెగులు, మెడ విరుపు, కంకి నల్లి తెగులు ఆశించినట్లు గుర్తించారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన మందులను వివరించారు. ఆయనవెంట ఏఈవోలు రాజశేఖర్, షోయబ్ అహ్మద్, రైతులు ఉన్నారు.

# పట్టణాభివృద్ధికి రూ.20 కోట్ల నిధులు విడుదల

### ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

కామారెడ్డి, అక్టోబర్ 4 : కామారెడ్డి పట్టణాభివృద్ధికి రూ.20 కోట్ల నిధులు విడుదలైనట్లు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఇటీవల మంత్రి కేటీఆర్ నిధులు మంజూరు చేశారని తెలిపారు. క్రీడాకారుల సౌకర్యార్థం ఇండోర్ స్టేడియం కోసం రూ.8 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కొత్త చెరువు వద్ద ఉన్న వైకుంఠధామం పనుల కోసం రూ.2 కోట్లు, పాత రాజంపేట రైల్వే గేట్ నుంచి శుభం ఫంక్షన్ హాల్ వరకు మిగిలిపోయిన ఆరులైన్ల రోడ్డు నిర్మాణానికి రూ.కోటి, జీవదాన్ దవాఖాన చౌరస్తా నుంచి సాయిబాబా ఆలయం మీదుగా తిరుమల అపార్ట్‌మెంట్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.కోటి మంజూరైందని తెలిపారు. పట్టణంలో వివిధ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం కోసం రూ.1.08 కోట్లు, నర్సన్నపల్లి స్వాగత తోరణం సుందరీకరణ కోసం కోటి రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇందిరాగాంధీ స్టేడియం కాంపౌండ్ వాల్ కోసం రూ.60 లక్షలు, రామారెడ్డి రోడ్ ఆటో స్టాండ్ నుంచి వయా సుభాష్ రోడ్డు బీటీ రోడ్డు కోసం రూ.52.90 లక్షలు, 47వ వార్డులో బీటీ రోడ్డు కోసం రూ.50 లక్షలు, దేవీ విహార్ నుంచి లింగాపూర్ వరకు సెంట్రల్ లైటింగ్ కోసం రూ.50 లక్షలు, 14వ వార్డులో సీసీ రోడ్డు, కల్వర్టుల నిర్మాణం కోసం రూ.45 లక్షలు, లింగాపూర్ స్వాగత తోరణం కోసం రూ.45 లక్షలు, డీఆర్సీ సెంటర్ కాంపౌండ్ వాల్ కోసం రూ.42 లక్షలు, డీఆర్సీ సెంటర్ వెనుక భాగం నుంచి పెద్ద చెరువు వరకు బీటీ రోడ్డు కోసం రూ.43 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. సరంపల్లిలో బీటీ రోడ్లకు 40 లక్షలు, రాజా ఆయిల్ మిల్ నుంచి పాంచ్ చౌరస్తా వరకు బీటీ రోడ్డు కోసం రూ.35 లక్షలు, పట్టణంలోని అభివృద్ధి పనులకు నిధులు విడుదలైనట్లు తెలిపారు. కామారెడ్డి సుందరీకరణ కోసం నాలుగు, ఆరులేన్ల రోడ్ల నిర్మాణంతో పాటు సెంట్రల్ డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలోని ఎనిమిది జంక్షన్లకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ వాళ్లు ఒప్పుకుంటే నూతనంగా ఏర్పాటు చేస్తామన్నారు. 2016 లో దసరా రోజున ఏర్పడిన కామారెడ్డి కొత్త జిల్లాను 2023 దసరా వరకు 7 సంవత్సరాల్లో అభివృద్ధి చేసుకున్నామన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్, కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, మాచారెడ్డి జడ్పీటీసీ మీనుకూరి రాంరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, బల్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

# ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం

రాజంపేట్, అక్టోబర్ 4 : మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ లింగాల స్వరూపాకృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జాజాల సురేందర్ కృషితో మండలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఆయనకు రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొండా హన్మాండ్లు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి గడ్డం బాల్‌రాజురెడ్డి, సీనియన్ నాయకులు నీరడి శంకర్, గడ్డం రాంరెడ్డి, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


బస్వన్నపల్లి నుంచి సోమారం వరకు బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ లింగాల స్వరూపాకృష్ణమూర్తి

## అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా దీక్ష



అదనపు జూనియర్ సివిల్ జడ్జి దీక్ష బట్టుకు పూలబొకే అందజేస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్

కామారెడ్డి, అక్టోబర్ 4 : కామారెడ్డి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా దీక్ష బట్టు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్, సభ్యులు ఆమెకు పూల బొకే అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్, బెంచ్ రిలేషన్స్ సంబంధాలు సక్రమంగా ఉండేలా చూస్తామని అన్నారు. బార్ సభ్యులందరూ సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, కోశాధికారి సూర్యప్రసాద్, సభ్యులు షబాన, విఠల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభకు తరలిన ఎస్సీ ఉపకుల సంఘాలు


హైదరాబాద్‌కు బయల్దేరిన ఎస్సీ ఉపకుల సంఘాల సభ్యులు

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 4 : కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పస్తం పరశురాం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్సీ 57 ఉపకులాల ఆత్మగౌరవ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బోరంచ రాజలింగం, ఉపాధ్యక్షుడు తిరుపతి, సంఘ సభ్యుడు కళ్లెం సత్యం, గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజరత్నం సాయిలు, గోసంగి జిల్లా ఉపాధ్యక్షుడు చిన్న దుర్గయ్య, జిల్లా గోసంగి ప్రచార కార్యదర్శి పాల్గొన్నారు.

## ఎంటర్‌ప్రైజెస్‌ల పరిశీలన


పాల్వంచలో ఎంటర్‌ప్రైజెస్‌ను పరిశీలిస్తున్న సెర్ప్ అధికారులు

మాచారెడ్డి, అక్టోబర్ 6 : పాల్వంచ మండల కేంద్రంతోపాటు మంథని దేవునిపల్లి గ్రామాల్లో డ్వాక్రా సంఘాల సభ్యులు రుణాలు పొంది ఏర్పాటు చేసుకున్న ఎంటర్‌ప్రైజెస్‌లను సెర్ప్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ గోవిందరావు బుధవారం పరిశీలించారు. డ్వాక్రా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న 20 ఎంటర్‌ప్రైజెస్ లను పరిశీలించి సభ్యులతో మాట్లాడారు. రుణాలు పొంది యూనిట్లు ఏర్పాటు చేసుకున్నవారు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం రమేశ్‌బాబు, ఎంపీఎం శ్రీనివాస్, అధ్యక్షురాలు, సీసీలు పాల్గొన్నారు.

## పీఆర్సీ ప్రకటనపై పునరాలోచించాలి

కామారెడ్డి, అక్టోబర్ 4 : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసి ఐదు శాతం పీఆర్సీ ప్రకటనపై పునరాలోచించాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి కోరారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సాయిలు, కేంద్ర సంఘం కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు, రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్‌కుమార్, ఈసీ మెంబర్లు సాయినాథ్, శాంతయ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ ప్రారంభం

భిక్కనూరు/రాజంపేట్, అక్టోబర్ 4 : బతుకమ్మ పండుగ సమీపిస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ప్రతి సంవత్సరం ఇచ్చే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించింది. భిక్కనూరు మండలంలోని అంతంపల్లి, రామేశ్వర్‌పల్లి గ్రామాల్లో సర్పంచులు మధు మోహన్‌రెడ్డి, పోతిరెడ్డి ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచులు గోపాల్, యశోద, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అనంత్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమృత రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి కమిటీ అధ్యక్షుడు తక్కళ్ల బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాజంపేట మండలంలోని బస్వన్నపల్లిలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ అల్లకొండ శ్రీజారమేశ్‌రెడ్డి, ఎంపీటీసీ సుమలత ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకిషన్, ఏపీవో రఘురాం, సీనియర్ అసిస్టెంట్ రేఖ, సెక్రటరీ స్వాతి, వార్డుమెంబర్లు, మహిళలు పాల్గొన్నారు.


అంతంపల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మధుమోహన్‌రెడ్డి


బస్వన్నపల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అల్లకొండ శ్రీజారమేశ్‌రెడ్డి